క్లుప్తంగా

తెలుగు వెలుగు ప్రతిభ పురస్కారాల ప్రదానం



నిజామాబాద్ రూరల్: నగరంలోని శివాజీనగర్ శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఆదివారం వివిధ రంగాలలో విశేష సేవలందించిన వ్యక్తులకు తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు ప్రదానం చేశారు. సమాఖ్య కార్యదర్శి చంద్ర శేఖర్, అశోకశర్మ, విపి చందన్ రావు, గోపికృష్ణ, ప్రభాకర్, వీరమ్మ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వైద్య శిబిరం



నిజామాబాద్ సిటీ: నగరంలోని నిరాశ్రయుల కేంద్రంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ ప్రాజెక్టు ఆఫీసర్ చిదుర రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి, పలువురికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



సుభాష్‌నగర్: రాష్ట్రంలోని మార్కెట్ కమిటీలతోపాటు సివిల్ సప్లయ్, ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో ఆదివారం 100 మంది చాటా వర్కర్లకు కొత్త లైసెన్సులను అందజేశారు. ఈసందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీకి హమాలీలు, చాటా, ముల్లే, ఇతర కార్మికులు మూలస్తంభాలని, రైతులతోపాటు వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ అపర్ణ, సూపరింటెండెంట్ లాబన్, గ్రేడ్–3 సెక్రెటరీ మధుసూదన్, డైరెక్టర్లు మల్లేష్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హిందుత్వంతోనే ప్రపంచ శాంతి



సుభాష్‌నగర్: హిందుత్వం ఒక్కటే ప్రపంచ శాంతికి ఆధారమని, హిందుత్వం వల్లే ప్రపంచంలో సౌభ్రాతృత్వం నెలకొల్పబడుతుందని ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు విభాగ్ సహ కార్యవాహ శ్రీనివాస్ అన్నారు. నగరంలోని కంఠేశ్వర్‌లో ఆదివారం నీలకంఠేశ్వర ఉద్యోగ ప్రభాస్ శాఖ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా విచ్చేసి, మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా పేరున్న ఆర్‌ఎస్‌ఎస్ తన వందేళ్ల ప్రయాణాన్ని ప్రారంభించింది నిత్య శాఖ ద్వారానే అని అన్నారు. ఆ శాఖ ఈరోజుకీ, ఎప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్ ఊపిరి అని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో ప్రపంచంలోని 100కు పైగా దేశాల నుంచి కోట్లాదిమంది పవిత్ర నది స్నానం ఆచరించడం కోసం తరలివస్తున్నారని, వారందరి విశ్వాసము హిందుత్వమేనని తెలిపారు. రాకేష్ శర్మ, కార్యకర్తలు, స్వయంసేవకుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రవేశిక పఠనం

తెయూ(డిచ్‌పల్లి): తెయూ న్యూ బాయ్స్ హాస్టల్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెయూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు భారత రాజ్యాంగ ప్రవేశిక పఠనం చేశారు. భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రతి ఒక్కరూ పఠనం చేయాలని తెయూ ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షుడు శివ పిలుపునిచ్చారు. నాయకులు పృథ్వి, సంతోష్, నిరంజన్, నాగేంద్ర, అజయ్, సాగర్, మధు, గణేష్, హరీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలు అవసరం



డిచ్‌పల్లి: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమేనని తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని విక్టరీ హైస్కూల్‌లో ఆదివారం వారు స్కూల్ వార్షికోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఎంఆర్‌ఐ సంతోష్, స్కూల్ డైరెక్టర్ గంగాధర్, సుజా సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ సామాజిక సమరసత వేదిక శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను ఆదివారం తెయూ వీసీ యాదగిరిరావు ఆవిష్కరించారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ బైపాస్‌లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సుభాష్‌నగర్‌లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, కార్పొరేటర్లు



డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో జెండా వందనం చేస్తున్న కమాండెంట్ సత్యనారాయణ, సిబ్బంది



నగరంలోని విద్యుత్ ప్రగతిభవన్‌లో..

మువ్వన్నెల జెండా రెపరెపలు



నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ నీతూకిరణ్, కమిషనర్ దిలీప్‌కుమార్, కార్పొరేటర్లు, అధికారులు



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో వాడవాడలా మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ విద్యాసంస్థలు, పలు స్వచ్ఛందసంస్థలు, సంఘాల్లో స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. అలాగే పలు పాఠశాలలు, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు.



తెలంగాణ యూనివర్సిటీలో..



సిరికొండ తహసీల్దార్ కార్యాలయంలో..



ధర్పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో..



పడకల్ గ్రామంలో..



నిజామాబాద్ ఏఎంసీ కార్యాలయంలో..



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఇందల్వాయి ఎంపీడీవో కార్యాలయంలో..



నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌లో..



డీసీసీబీ కార్యాలయంలో..



నగరంలోని జిల్లా గ్రంథాలయంలో..



టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో..



నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో..



బీజేపీ జిల్లా కార్యాలయంలో..



బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



ఐడీసీఎంఎస్ కార్యాలయంలో ..



సీపీ ఆఫీస్‌లో ..



ఐఎంఏ ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లిలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో..



ఆర్టీసీ కార్యాలయంలో..



సారంగాపూర్ జెడ్పీ హెచ్‌ఎస్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు.. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో..

జాతీయ జెండాతో చిన్నారులు

నగరంలోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్‌లో.. స్నేహ సొసైటీలో..

వివేకానంద వేషధారణలో బాలుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు మండలాల్లో నూతన పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత



నర్సింగ్‌పల్లిలో ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



కమలాపూర్‌లో ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్



సీతాయిపేట్ గ్రామంలో..

సాక్షినెట్‌వర్క్: రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని, ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని నర్సింగ్‌పల్లిలో ఆదివారం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయా పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట మీద ఉంటుందని, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని గుర్తుచేశారు. డిచ్‌పల్లి మండలం కమలాపూర్‌లో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రా లు పంపిణీ చేశారు. సిరికొండ మండలం చిన్నవాల్గోట్‌లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, ధర్పల్లి మండలం సీతాయిపేట్‌లో జిల్లా ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్, జక్రాన్‌పల్లి మండలం నారాయణ్‌పేట్‌లో అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్, రూరల్ మండలం మల్కాపూర్(ఏ)లో ప్రత్యేక అధికారి రాజేందర్,అధికారులు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.



నారాయణ్‌పేట్‌లో..



చిన్నవాల్గోట్‌లో మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్



మల్కాపూర్(ఏ) గ్రామంలో..

ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదే



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్.. విద్యార్థులను సన్మానిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదే అని, బీఆర్ అంబేడ్కర్ అన్ని దేశాల రాజ్యాంగాలను క్రోడీకరించి మనకు ఈ రాజ్యాంగాన్ని అందించారని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా అంకిత్ మాట్లాడుతూ.. దేశంలో ప్రతి పౌరుడికి హక్కుల కల్పన ఎంతో కీలకం అని అన్నారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కళాజాత సిబ్బంది జానపద గేయాలు పాడుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, సంకేత్, ఆర్డీవో రాజేందర్ ఉన్నారు.

యువకులకు క్రీడా పోటీలు

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో రాములు బహుమతులు అందచేశారు. చైర్మన్ శ్రీకాంత్, రాజేందర్, వినోద్, ప్రశాంత్,యశ్వంత్, రవి, రాజు, నవీన్ ఉన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం అందజేత

సిరికొండ: మండలంలోని తూంపల్లి శివారులోగల కొత్త తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉత్సవాలకు హాజరు కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌ను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. వచ్చే నెల 7నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బూస రాజు, రాజేశ్వర్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, రాములునాయక్, గంగామురళి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	95,700
22 క్యారెట్స్	76,035		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	60	100
మెంతికూర	20	40	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.30, 4.30, 7.20, 10.00
- స్క్రీన్-2 ఐ డెంటిటీ(తెలుగు)-01.30; డాకు మహారాజు(తెలుగు)-4.30,10.20; గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
- స్క్రీన్-3 స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00,4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10; డాకు మహారాజు (తెలుగు)- 4.20
- స్క్రీన్-3 తొలిమనసు(తెలుగు)-11.05; గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00; గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40; హత్య(తెలుగు)-10.30
- స్క్రీన్ -4 డియర్ కృష్ణ(తెలుగు)-11.00; ఐ డెంటిటీ(తెలుగు)-1.45; హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00; డాకు మహారాజు(తెలుగు)-7.20; పుష్ప-02(తెలుగు)-10.25

- లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)
- దేవి డాకు మహారాజు(తెలుగు)
- నటరాజ్ స్కైయ్ ఫోర్స్(హిందీ)
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

సంక్షిప్తం

వామపక్షాల బైక్‌ర్యాలీ

నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో వామపక్ష నాయకులు ఆదివారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ సర్కార్ దేశ వ్యవసాయాన్ని, పెట్టుబడిదారులైన దోపిడీదారులకు అప్పచెప్పడానికి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. నాయకులు ఆకుల పాపయ్య, కంజర భూమయ్య, రామకృష్ణ,భూమయ్య, సురేష్, గంగారెడ్డి, రాజేశ్వర్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ శివారులోగల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రమోద్, ప్రణయ్, రుత్విక్, అక్షయ్, చరణ్ ఇటీవల రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం విద్యార్థులను ఆర్‌సీవో సత్యనాథ్‌రెడ్డి అభినందించారు.

పేకాట స్థావరంపై దాడి

సిరికొండ: మండల కేంద్రంలోని పేకాట స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం అర్ధరాత్రి దాడి చేసినట్లు ఎస్సై రామ్ తెలిపారు. పేకాడుతున్న నలుగురిని పట్టుకొని, వారి వద్ద నుంచి రూ.6625నగదు, సెల్‌ఫోన్లను, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.